ఆర్అండ్ బీ సెక్షన్లో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీలు..




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 187 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- గురువారం 04 జూలై 2024

## తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ వాయిదా



**న్యూఢిల్లీ,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 4వ తేదీన తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని తెలిసిందే. కానీ మంత్రివర్గ విస్తరణ వాయిదా పడినట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక కూడా వాయిదా పడినట్లు సమాచారం.వారం రోజుల తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ భేటీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీల సమక్షంలో జరిగింది. నేతల అభిప్రాయాలను అధిష్ఠానం అడిగి తెలుసుకుంది. పీసీసీ అధ్యక్ష నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలని ఒక అభిప్రాయానికి వచ్చినప్పటికీ, ఎవరికి ఇవ్వాలో నిర్ణయం తీసుకోలేకపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో నిర్ణయం తీసుకోవడం కంటే కొంత సమయం వేచి చూసి ఆ తరువాత చర్చించడం మంచిదని అగ్ర నేతలు అభిప్రాయపడినట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో క్యాబినెట్ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం.




# జికా వైరస్..

## రాష్ట్రాలకు కేంద్రం సూచనలు

**ముంబయి,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్రలో జికా వైరస్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. పూణెలో ఇద్దరు గర్భిణీలు సహా ఆరుగురికి జికా వైరస్ పాజిటివ్ అని తేలిన విషయం తెలిసిందే.అరంద్వానే ప్రాంతంలో నాలుగు, ముండ్వా ప్రాంతంలో రెండు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. జికా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు అప్రమత్తంగా ఉండాలి.వారికి నిరంతరం పరీక్షలు నిర్వహించాలి. ఈ వైరస్ పాజిటివ్గా పరీక్షించిన తల్లుల పిండాల పెరుగుదలను పర్యవేక్షించాలి. వారిపట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. అలాగే ఈ వైరస్కు గురైన బాధిత గర్భిణీ స్త్రీ పిండంలో జికా మైక్రోసెఫాలీ నాడీ సంబంధిత పరిణామాలతో సంబంధం కలిగి ఉన్నందున, పర్యవేక్షణ కోసం వైద్యులను అప్రమత్తం చేయాలని కేంద్రం సూచించింది. నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు,ఆరోగ్య సౌకరాల్లో కీటకాలు లేకుండా నిఘా పెంచాలని, నియంత్రణ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని రాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఆదేశించింది. ఈ వైరస్ పట్ల ప్రజల్లో భయాందోళనలను తగ్గించడానికి సోషల్ మీడియా, ఇతర ప్లాట్ఫారమ్లలో ముందు జాగ్రత్తగా సందేశాలు పంపి అవగాహన కల్పించాలని రాష్ట్రాలను కోరింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్..




**హైదరాబాద్,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. జనరల్ ట్రాన్స్ఫర్లపై నిషేధం ఎత్తివేస్తూ సీఎస్ శాంతికుమారి ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నెల 5 నుంచి 20 వరకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొదలుకానుంది. సాధారణ బదిలీల విషయంలో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అన్ని విభాగాల్లోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మోడీకి బిగ్ షాక్..




### ప్రతిపక్షాలతో కలిసి వాకౌట్ చేసిన బీజేపీ మిత్ర పక్షం

**న్యూఢిల్లీ,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్నటి వరకు బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ (బీజేడీ) తన తీరును మార్చుకున్నది. ఇకపై పార్లమెంట్లో బీజేపీకి మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించింది. తాజాగా ప్రతిపక్షాల చెంతకు చేరింది. వారితో కలిసి రాజ్యసభ నుంచి వాకౌట్ చేసింది. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు బీజేడీ మద్దతు ఇచ్చింది. ప్రధాని మోడీ రెండో ప్రభుత్వం హయాంలో పలు కీలక బిల్లుల ఆమోదానికి సహకరించింది. జమ్ముకశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన బిల్లు, ఉగ్రవాద నిరోధక చట్టం (యూఏపీఏ), సమాచార హక్కు చట్టానికి సవరణలు, ఢిల్లీ అధికారులపై లెఫ్టినెంట్ గవర్నర్కు పూర్తి నియంత్రణ కల్పించిన చట్టం వంటి అనేక వివాదస్పద బిల్లులకు పూర్తి మద్దతు ఇచ్చింది. అత్యవసర సమయంలో బీజేపీకి అత్యున్నత మిత్రపక్షంగా బీజేడీ వ్యవహరించింది. కాగా, 24 ఏళ్ల పాటు ఒడిశాకు సీఎంగా ఉన్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ ఇటీవల జరిగిన లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభావాన్ని చవి చూసింది. 12 ఎంపీ సీట్లలో ఓటమితోపాటు ఒడిశాలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఒడిశాలో చాలా కాలం తర్వాత బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేడీ తన తీరును మార్చుకున్నది. ఇకపై పార్లమెంట్లో బీజేపీకి మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించింది.ప్రతిపక్షాలతో కలిసి బీజేపీకి వ్యతిరేకంగా గళమెత్తింది. బుధవారం రాజ్యసభలో ప్రధాని మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం ఇచ్చిన ఆయన యూపీఏ మాజీ చైర్పర్సన్ సోనియా గాంధీపై విమర్శలు చేశారు. 'ఈ వ్యక్తులు ఆటో పైలట్, రిమోట్ పైలట్తో ప్రభుత్వాన్ని నడపడానికి అలవాటు పడ్డారు.వారికి పని చేయడంపై నమ్మకం లేదు, ఎలా వేచి ఉండాలో వారికి తెలుసు' అని విమర్శించారు. దీంతో ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపాయి. మల్లికార్జున్ ఖర్గే జోక్యానికి రాజ్యసభ ఛైర్మన్ అనుమతించలేదు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

## లోక్సభ ఎన్నికల్లో ఓటమితో భారాసకు దిష్టిపోయింది: కేసీఆర్

**గజ్వేల్,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస విజయ ప్రస్థానంలో లోక్సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు.కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు.



## రాష్ట్రంలో పవర్ కట్స్ లేవు: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్,జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని, కేవలం విద్యుత్ అంతరాయాలు మాత్రమే ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా చిట్చాట్లో తెలిపారు.'బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని కాంగ్రెస్లోకి రమ్మని మేం అడగడం లేదు. కేసీఆర్ అన్యాయాన్ని అరికట్టాలని వారే వస్తున్నారు. త్వరలోనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం. పీసీసీ నియామక కసరత్తు మొదలైంది. ప్రజలు కోరుకుంటే కొండలు, గుట్టలకూ రైతు భరోసా ఇస్తాం' అని పేర్కొన్నారు.



## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన రావులకర్ వెంకటేష్ (ఆర్కే)




**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లు, బదిలీలో భాగంగా బుధవారం ఎలకతుర్తి మండలం జగన్నాధ పూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఏకతుర్తి మండలం కోతుల నడుమ గ్రామంలోని బీసీ కాలనీలో తొమ్మిదేళ్లుగా ప్రధానోపాధ్యాయునిగా సేవలందించారు. ఎక్కడ ఉపాధ్యాయునిగా సేవలందించిన అక్కడ ఆ స్కూలుకు, ఆ గ్రామానికి వన్నె తీసుకొచ్చారు. 9 ఏళ్ల క్రితం ఆ పాఠశాలకు వెళ్లినప్పుడు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉంటే, మరో ఉపాధ్యాయుని కోసం పట్టు వదలని విక్రమార్కుడిలా పై అధికారులను ఒప్పించి రెండో ఉపాధ్యాయుని కొలువుదీరేలా చేసిన మొండి ఘనుడు రావులకర్ వెంకటేష్, బదిలీపై వెళు న్నప్పుడు పోతుల నడుమ గ్రామస్తులు ప్రధానోపాధ్యాయులు రావుల కార్ వెంకటేష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఒక మంచి మనిషి ప్రధానోపాధ్యాయుడు బదిలీ పై వెళ్తున్నప్పుడు గ్రామస్తులు చూపిన ప్రేమాభిమానాలు, ఆయన నిజాయితీకి, ఆయన ఉపాధ్యాయ తత్పరానికి, విద్యార్థులకు అంకితభావంతో చేసిన బోధనలు, చేసిన సేవలు గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు.

## తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ



**హైదరాబాద్, జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు ఇంటరాక్టివ్ వైట్ బోర్డులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు పాఠశాల విద్యార్థులకు 20వేల ల్యాప్‌టాప్‌లు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనిపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు, నోకియా సంస్థ ప్రతినిధులతో సీఎం చర్చించారు. ల్యాప్‌టాప్‌లు ఏ క్లాస్ నుంచి అందించాలనే అంశాన్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

## ఎక్సైజ్ సీఐ ఎస్సైని వెంటనే సస్పెండ్ చెయ్యాలి

**- సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**

**- Vck పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్ డిమాండ్**



**చిట్యాల, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలాలో గుడుంబా ప్రతి గ్రామాల్లో విచ్చల విడిగా అమ్ముతున్నారు కొన్ని గ్రామాల్లో గుడుంబా బట్టీలు పెట్టి తీస్తూ గ్రామాల్లో కి సరఫరా చేస్తు న్నారు గుడుంబా పెట్టడానికి బెల్లం పట్టికి ఉపయోగించేది పోయి చెక్కర కెమికల్స్ ఉపయోగించి సారకాస్తు పాకెట్స్ చేసి అధికారుల అండ దండలతో గ్రామాల్లో విచ్చలవిడిగా పాకెట్లు వేస్తూ వాళ్ళ దందా జోరుగా కొనసాగిస్తున్నారు కాయకష్టం చేసుకుంటున్న రోజు వారి కూలీ నిరుపేదలు దానికి బానిసలై 30 నుంచి 40 నలభై సంవత్సరాల మధ్యలోనే వాళ్ళ కుటుంబాలకు దూరమై చనిపోతున్నారు చిన్న వయసులోనే కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా పెట్టడానికి ఎలాంటి పరిమిషన్ ఇవ్వకు న్నా పెట్టిన వారిపైన చట్ట పరమైన నిబంధనలు ఉన్న వాళ్ళ దందా ప్రత్యక్షంగా పరోక్షంగా నడుస్తా ఉంది వీళ్లకు సహకరిస్తున్న ఎక్సైజ్ సీఐ ఎస్సై ని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము గ్రామా ల్లో 18 పద్దెనిమిది సంవత్సరాలు ఉన్నటువంటి పిల్లలు గుడుంబాకు అలవాటు పడి జీవితాలు రోడ్డున పడుతున్నాయి వీటిని అరి కట్ట పోతే ఆందోళన చేస్తాము అని తెలియ తెలియజేశారు.

## ఆర్‌అండ్ బీ సెక్షన్లో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీలు..

**హైదరాబాద్,జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆర్ అండ్ బీ సెక్షన్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్ అండ్ బీ విభాగాన్ని మంత్రి పరిశీలించారు.సచివాలయంలో ఉద్యోగుల పనితీరును తెలుసుకునేందుకు మంత్రి వెళ్లారు. ఆర్ అండ్ బీ విభాగంలో ఆకస్మికంగా తనిఖీ చేయగా ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడంతో షాక్ తిన్నారు. సమయం దాటినా చాలా మంది ఉద్యోగులు కార్యాలయానికి రాకపోవడంతో మంత్రి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఉద్యోగులు ఉదయం 10 గంటలకు కార్యాలయానికి రిపోర్టు చేయాలి. తెలంగాణ సచివాలయంలో ఉదయం 11.00 గంటలు అయిన 80 శాతం ఉద్యోగులు ఆఫీసులకు రాకపోవడంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసిస్టెంట్, అడిషినల్ సెక్రటరీ స్థాయి అధికారులు కూడా ఆఫీసులకు ఆలస్యంగా రావడంపై ప్రశ్నించారు. 11కి రాలేదు.. మళ్లీ 6కి వెళ్లిపోతారు.. మళ్లీ మధ్యలో ఆఫ్ అంటూ.. అధికారుల తీరుపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు పలు వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి.. కొన్ని విషయాలపై అధికారులు స్పందించకపోవడంతో మీ వివరాలు కూడా మీకు తెలుసా? అంటూ ఫైర్ అయ్యారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని వార్నింగ్ ఇచ్చారు. ఇలాగే కొనసాగితే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మంత్రి వచ్చిన ఇప్పటి వరకు ఉద్యోగులు రాకపోవడం ఏంటని మండిపడ్డారు. ఉద్యోగులు రోజూ ఇలానే వస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. మొదటిసారి తనిఖీ కావడంతో.. వదిలేస్తున్నాని ఇదే మళ్లీ రిపీట్ అయితే.. చర్యలు తప్పవని హెచ్చరించారు.



# పారా అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడుగా ముత్తినేనీ వీరయ్య

**హైదరాబాద్, జూలై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** పారా అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడుగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వే క్రీడా ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తున్న పారా అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణను గుర్తించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఉత్తర్వులు ఇవ్వడానికి కారకులైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముత్తినేనీ వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. సికింద్రాబాద్ లోని రైల్వే క్రీడా ప్రాంగణంలో జరిగిన మొదటి జూనియర్స్, సబ్ జూనియర్స్ పారా అథ్లెటిక్ చాంపియన్ షిప్ –2024 ను వీరయ్య ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వము పారా క్రీడలను నిర్లక్ష్యము చేసిందని, ఎన్ని సార్లు అడిగినా పారా విభాగము ఎర్పాటు చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడగానే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని మార్చి 18 న వికలాంగ క్రీడలను ప్రోత్సహించే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు క్రీడల్లో పారా క్రీడలను చేర్చుతూ ఉత్తర్వులు ఇవ్వడంతో పారా అథ్లెట్ల కి రేవంత్ రెడ్డి దిక్సూచి గా మారారని అన్నారు. రాబోయే కాలంలో వికలాంగులు క్రీడలను ప్రోత్సహించే విధంగా ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో అధ్యయనం చేసి అక్కడి కంటే మెరుగ్గా ఇక్కడ చర్యలు చేపట్టేలా ప్రయత్నం చేస్తా అన్నారు. మన అసోసియేషన్ మెంబర్ అయినా జీవన్ జీ దీప్తి పారా వరల్డ్ చాంపియన్ షిప్ లో , ఏసియన్ పారా అథ్లెటిక్ క్రీడల్లో గోల్డ్ మెడల్ గెలిచి వరల్డ్ రికార్డు సైతం నమోదు చేయటం తో పాటు ఆగస్టులో ఒలింపిక్ పారా క్రీడలలో పాల్గొన బోతున్నందుకు మన రాష్ట్రానికి, దేశానికి గర్వ కారణమన్నారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింగారపు బాబు, జనరల్ సెక్రటరీ గాడిపల్లి ప్రశాంత్, వీల్ చైర్ ఇండియన్ క్రికెట్ టీమ్ హెడ్ కొచ్ సైదులు,



మరో పారా క్రికెట్ ఇండియా కోచ్ చంద్రబాన్ గిరి, హెలెన్ కిల్లర్ విద్యాసంస్థల చైర్మన్ ఉమర్ ఖాన్, సంఘము సలహాదారు తలారి సంజీవయ్య, ట్రెజరరీ నూక రాజు, రాగుల నరేష్ యాదవ్, దామరుప్పల రమాదేవి, చల్ల పవన్, దీరావత్ మహేష్, ఎన్ ఐ ఎస్ కోచ్ కబీర్ దాస్ తదితరులు పాల్గోన్నారు.

# మాల, మాదిగ కులాల మధ్య వున్నా గొడవలను పరిష్కరించిన పరకాల ఏసిపి కిషోర్ కుమార్

**నడికూడ, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముస్తాలపల్లి గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా మాల మాదిగ కులాల మధ్యలో చిచ్చు రగులుతూ పదుల సంఖ్యలో కేసులు నమోదవుతూ వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. రెండు కులాల మధ్యలో చిచ్చు ఒకరి కంటే ఒకరు పై చేయి అంటూ కొట్టుకుంటూ గత కొన్ని ఏళ్లుగా కేసుల పాలవుతున్నారు. ప్రతి ఏటా దసరా వచ్చిందంటే ఈ రెండు కులాలు మధ్య రగడ రచ్చ రచ్చ. కొట్టుకుంటూ విడిపోతున్నారు. ఇటీవల గత నెల 25వ తేదీ గ్రామంలో చిన్నచిన్న విషయాలలో మళ్లీ మాల మాదిగ రెండు కులాల మధ్య చిచ్చు మొదలైంది. అప్పటినుండి మొదలు నేటి వరకు ప్రతి విషయంలో రెండు కులాల వారు కొట్టుకుంటూ కేసుల పాలవుతున్నారు. గ్రామంలో ఒక వర్గానికి చెందిన వారు రెండు కులాల మధ్య సమస్యలు పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నీ కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ఏసిపి కిషోర్ కుమార్ కు రెండు కులాల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడంతో.




ప్రజల వద్దనే ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ యందు మాల మాదిగ రెండు కులాల సభ్యులను పిలిచి వారి సమస్యలను వారి గ్రామంలోనే పరిష్కరించడం జరిగింది. గ్రామంలో అందరూ కలిసి ఉంటే కలదు సుఖం కానీ గొడవలు పెట్టుకుని కేసుల పాలు అవుతే ఇబ్బందుల పాలు అవుతారని తెలిపారు. మీ రెండు కులాలు



కలిసి ఉంటే గత కొన్ని ఏళ్లుగా పెట్టుకున్న కేసులన్నీ పరిష్కరిస్తానని మళ్లీ ఎలాంటి గొడవలకు దిగకూడదని తెలిపారు. ఏళ్ల తరబడి ఉన్నా రెండు కులాల సమస్యలను పరిష్కరించిన ఏసిపి కిషోర్కుగ్రామ ప్రజలు చేతులు జోడించి ధన్యవాదాలు తెలిపారు.

# నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**- రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు - ఆలోచన బాగా ఉన్న, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవు- మొక్కల పెంపకంపై ఖచ్చితమైన ఆడిట్ నిర్వహించాలి**



**పెద్దపల్లి జిల్లా,జూలై 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకం, సంరక్షణలో నాణ్యత పెరగాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి లతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యాచరణతో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలని అన్నారు. పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర



మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల ఆడిట్ నిర్వహించాలని అన్నారు. మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న ఎన్.టి.పి.సి., ఆర్.ఎఫ్.సి.ఎల్., సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్ మిల్లులు, మొదలగు పరిశ్రమలు వాటి పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని, రాజకీయాలకతీతంగా అందర్నీ కలుపుకొని పనిచేయాలని, ఆర్ అండ్ బీ శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరు వైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్ ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహనకల్పించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం జిల్లాలో 27 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, వంద శాతం నాటిన మొక్కల సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను అధిగమిస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని పోవాలని అన్నారు.మొక్కలు నాటే సమయంలో కరెంటు పోల్ దగ్గర పెట్టడం, రోడ్డుకు సమీపంలో నాటడం మానివేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్న మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు అందుబాటులో ఉన్న సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ చెట్ల సంరక్షణ ద్వారా భూ సంరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కు కేటాయించుకొని ప్రస్తుత సంవత్సరం లక్షా 30 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద 11 వేల మొక్కలు, బ్లాక్ ప్లాంటేషన్ కింద 7 వేల 600 మొక్కలు, మిగిలిన మొక్కలు ఇండ్లకు పంపిణీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్లు నాటే మొక్కల సంరక్షణ కోసం అవసరమైన మేరకు ట్రీ గార్డులు, వాటికి నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇండ్లకు అందించే మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను పౌరులు తీసుకోవాలని, గ్రీన్ పెద్దపల్లి రూపకల్పన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో పౌరులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు మంత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ, డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను విద్యార్థుల సౌకర్యార్థం గ్రౌండ్ చుట్టూ గార్డెనింగ్, ప్లే గ్రౌండ్ గా అభివృద్ధి చేయాలని, దీనికి సంబంధించిప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని మంత్రి సూచించారు. ఏ.సి.పి. జి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డి.ఆర్.డి.ఓ. రవీందర్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# జులై 4 దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ
- ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, యుఎస్ఎఫ్ఐ, ఏఐఎఫ్‌డిఎస్




**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో విద్యా రంగం పట్ల పరీక్షల నిర్వహణ పట్ల పేపర్ లీకేజీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ "జులై 4న కెజి టూ పిజి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్" ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చింది.బుధవారం హన్మకొండలోని బాలసముద్రంలో గల ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆఫీస్ లో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషయిన సంతోష్, పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహ రావు, ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రంజిత్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, యు.ఎస్.ఎఫ్.ఐ. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేష్ లు మాట్లాడుతూ.. నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నీట్, యుజిసి నెట్ పేపర్ లీకేజీ కి ఘటనను నిరసిస్తూ జూలై 4న విద్యార్థి సంఘాలు ఇచ్చిన కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యావేత్తలు మేధావులు ,విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.ఎస్. ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఊటుకూరి ప్రణీత్ గౌడ్, కసర బోయిన రవితేజ, శ్రీపతి వినయ్, కుక్కల కుమార్, వేల్పుల చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు మహేష్, ముషరాఫ్, రమేష్, యుఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యం..

- నీతి నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చెస్తాను..
- నేను తప్పు చేయను ఎవరిని తప్పు చేయనివ్వను..
- ప్రతీ ఒక్కరూ ప్రజలకు జవాబుదరిగా ఉండాల్సిందే..
- 101మంది కల్యాణ లక్ష్మి, 6 గురుకి ముఖ్యమంత్రి సహాయ నిధి

లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి








**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి చెందిన 101మంది లబ్ధిదారులకు రూ.1కోటి 01లక్ష 11వేల 716 రూపాయల విలువగల చెక్కులను అలాగే 6 గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 1లక్ష 37వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పదవి కాలం ముగుస్తున్న ఎంపిటిసిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా కొత్త పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చెసిందని, ఆదాయానికి మించిన అప్పులు తేవడం వాళ్లే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఆగస్టు 15లోపు రుణ మాఫీ జరుగుతుందని అన్నారు. ఎంపిటిసిలు పదవి కాలం ముగుస్తుందని బాధపడవద్దని, పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ప్రధాన కర్తవ్యమని నీతి, నిజాయితీగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులు కూడా అంతే నిబద్ధతతో పని చేయాలనీ సూచించారు. నేను తప్పు చేయను, తప్పు చేయనివ్వని స్పష్టం చేశారు. తప్పు చేయాలనే ఆలోచన ఉన్న వాళ్ళు వేంటేనే వెళ్లిపోవాలని, ఒకవేళ నా ద్రుష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని పేర్కొన్నారు. మండలంలో చాలా రోడ్లు అద్వానంగా ఉన్నాయని, త్వరలోనే రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్గడ్ నుండి సూరారం రోడ్డుతో పాటు మండల కేంద్రంలో 3కోట్లతో నూతన మండల కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్యా, పేద ప్రజలకు మరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించాలనే లక్ష్యం ముందుకు వెళ్తున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. బాల కార్మికుల వెట్టిచాకిరి నుండి విముక్తి యే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జులై 1వ తేది నుండి జులై 31వ తేది వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ 10వ విడత పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆవిష్కరించారు. పోలీసు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు మరియు ఇతర ప్రభుత్వ ఇతర ఎన్జీవో సంస్థలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో బాల కార్మికులతో పాటు ,వేధింపులకు గురైన బాలలను గుర్తించడము, ఆశ్రమాలలో ఆచూకీ తెలియకుండా ఉన్న బాలలను గుర్తించి వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో అట్టి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకై పనిచేసి పిల్లల పట్ల ఎవరైనా కఠినంగా వ్యవహరించినట్లయితే వారి పైన తగిన చర్యలు చేపట్టాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం నందు అదనపు డీసీపీ రవి హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన బాలల సంరక్షణ సమితి చైర్ పర్సన్స్ దామోదర్, వసుధ, ఉప్పలయ్య, బాలల పరిరక్షణ అధికారులు ప్రవీణ్, రాజు, రవికాంత్ చైల్డ్ లైన్ కోఆర్డినేటర్స్ భాస్కర్, శ్వేత, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, డైరెక్టర్ సిస్టర్ సహాయ , షేర్ ఎన్జీవో ప్రతినిధులు శిరీష, వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ హెచ్ టి యు సిబ్బంది పసియోద్దీన్ ,మల్లేష్, భాగ్యలక్ష్మి శ్రీనివాస్, రామారావు తో పాటు మూడు జిల్లాలకు చెందిన పోలీస్ మరియు లేబర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యూపి ఘటనకు బీజేపీ ప్రభుత్వానిదే బాధ్యత

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు




**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో హత్రాస్ జిల్లాలో జరిగిన ఘటనకు ఆ రాష్ట్ర బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ హిందూత్వం పేరుతో ప్రజలపై మూడ నమ్మకాలను పెంచి పోషిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు.ప్రజలను శాస్త్రీయ ఆలోచలనవైపు నడవకుండా దేవుళ్లు, బాబాలు అంటూ ప్రజల మెదళ్లను కలుషితం చేస్తున్నారు విమర్శించారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే ఇలాంటి సంస్కృతి రోజు రోజుకు పెరిగి పోతున్నదని, అందులో బాగంగానే యూపీలో భోలే బాబా పేరుతో జరిగిన అధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట ఘటన అన్నారు. అక్కడి భక్తులకు సరైన ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా యూపీ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ ఘటన విషయంలో వైఫల్యాన్ని అంగీకరించి "హోమ్ మంత్రి" రాజీనామా చేయాలని, భోలె బాబాకి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. యూపి తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకి రూ. 50 లక్షలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అన్నారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిట్ వరంగల్‌లో 2023/24 విద్యా సంవత్సరానికి బిటెక్ విద్యార్థులకు 82% ప్లేస్‌మెంట్

**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ మార్కెట్లపై ప్రభావం ఉన్నప్పటికీ, నిట్ వరంగల్ 2023-24 విద్యా సంవత్సరానికి బిటెక్ విద్యార్థులకు 82% ప్లేస్‌మెంట్ ఎంటెక్, ఎంసీఏ, ఎంఎస్ సి, ఎంబీఏ తో సహా మొత్తం 76% ప్లేస్‌మెంట్‌ను సాధించింది. ఈ ఏడాది రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ప్రైవేట్ రంగానికి చెందిన 250కి పైగా కంపెనీలు, 10 ప్రభుత్వ రంగ సంస్థలు పాల్గొన్నాయి. అర్హత సాధించిన 1483 మంది విద్యార్థుల్లో 1128 మంది విద్యార్థులు ఉద్యోగ ఆఫర్లను పొందారు. రవి షా, బిటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈ సి ఈ) సంవత్సరానికి అత్యధికంగా 88 లక్షల ప్యాకేజీని పొందారు. మరో 12 మంది విద్యార్థులు సంవత్సరానికి 68 లక్షల ప్యాకేజీని పొందారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో పనిచేస్తున్న కంపెనీల నుండి అత్యధిక ప్యాకేజీ ఆఫర్లు విద్యార్థులకి అందాయి. ఈ సంవత్సరంకు సగటు ప్యాకేజీ 15.6 లక్షలు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా అనాలిసిస్, డేటా సైన్స్, డేటా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ అనాలిసిస్, ప్రొడక్ట్ ఇంజనీర్, కన్సల్టెంట్, మేనేజ్‌మెంట్, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ వంటి ఏరియాస్ లో ఈ సంవత్సరం ఆఫర్ చేయబడ్డాయి. మొత్తం ఆఫర్లలో 54% ఐటీ రంగంలో పనిచేస్తున్న కంపెనీల నుంచి వచ్చాయి. ఈ ఏడాది ప్రభుత్వ రంగ సంస్థల్లో రిక్రూట్ అయ్యే విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నిట్- వరంగల్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, మాట్లాడుతూ..ఈ సంవత్సరం ఉద్యోగాలు స్తంభించిపోయాయని మీకందరికీ తెలుసు. కెరియర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ ప్రొఫెసర్ జె. డేవిడ్సన్, తన బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిట్ వరంగల్‌పై నమ్మకం ఉంచినందుకు రిక్రూటర్‌లు, పూర్వ విద్యార్థులకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నెలలో మరికొన్ని కంపెనీలు క్యాంపస్‌ను సందర్శించే అవకాశం ఉందని, ఇంకా కొంత మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలకు అభినందనలు తెలియజేశారు.





# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్రమళ్ళ సుధాకర్‌ని పరామర్శించిన ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** జనగామ మున్సిపాలిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రమల్ల సుధాకర్ ని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్, తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి బుధవారం వారి నివాసంలో పరామర్శించారు. ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సుధాకర్ కారును దగ్ధం చేయగా విషయం తెలుసుకుని జంగా రాఘవ రెడ్డి ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వాళ్ళలో జంగా రాఘవరెడ్డి తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జులై 7న డ్రాయింగ్ పోటీలు



**హనుమకొండ, జూలై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ కు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీన "సేవ్ గర్ల్ చైల్డ్" అనే అంశం పైన హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ఉదయం 9 గంటలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మధ్య కాలంలో చిన్నారులు, మహిళలపై జరుగుతున్నా అఘాయిత్యాలపై ఆమె మీడియా తో మాట్లాడుతూ తనదైన పద్దతిలో పిల్లలకు, పెద్దలకు అవగాహన కలిగించే దిశగా ఆడపిల్లను కాపాడండి అనే అంశం పైన డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇతర వివరాలకై 8143643337 లో సంప్రదించవచ్చని సూచించారు.

# పరకాల ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్



**పరకాల, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పోలీస్ స్టేషన్ లో 2009 బ్యాచ్‌కు చెందిన వడ్లూరి క్రాంతి కుమార్ ఎస్ హెచ్ ఓ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జూలై 2న వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్స్పెక్టర్లు, 5గురు ఎస్ఐ లను వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలో భాగంగా పరకాల పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్ఓగా పనిచేసిన రవి రాజు బదిలీపై విఆర్ వరంగల్ వెళ్లగా, ఆత్మకూరు నుండి పరకాల ఎస్‌హెచ్ఓగా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

# అస్త వ్యస్తంగా మారిన తీగల వంతెన రోడ్డు

**కరీంనగర్, టౌన్ జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా మానైర్ వాగు మీద నిర్మించిన తీగల వంతెన రోడ్డు అస్తవ్యస్తంగా గుంతల మయంగా మారింది, కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్ళే వాహనాలు తక్కువ సమయం లో గమ్యానికి లో చేరే విధంగా, ఈ వంతెనను గత ప్రభుత్వ హయంలో నిర్మించారు, అప్పటి నుండి కొన్ని మరమ్మతులు జరిగిన, రోడ్డు మాత్రం మారలేదు, తీగల వంతెన మీద వెళ్ళే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు, మరియు రోడ్డు పై గుంతల వల్ల ప్రమాదాలు అవుతున్నాయి, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు, అని స్థానికులు చెబుతున్నారు.



## తెలంగాణ మోడల్ స్కూల్, ఘన్ముక్ల, వీణవంక మండలం గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం

**వీనవంక, జులై3(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మోడల్ స్కూల్, ఘన్ముక్ల, వీణవంక మండలంలో ఖాళీగా ఉన్న కామర్స్ ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయబడుతున్నదిఅర్హత:సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (m.com) మరియు b.com కలిగి ఉండాలి.ఆసక్తి కలిగిన అభ్యర్థులు 04/07/2024 గురువారం లాగా పాఠశాలలో దరఖాస్తు చేసుకొనగలరు ...ప్రిన్సిపాల్.

## ఖమ్మం నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాటేటి కిరణ్ కుమార్



**ఖమ్మం, జూలై 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించిన అగస్త్య అభిషేక్ ను బిఆర్ఎస్ యువజన నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యాక్రమములో నగర ఉపాధ్యక్షులు సరిపుడి గోపి , కళ్యాణ్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# ఎస్పీ ఆఫీసులో పాము కలకలం

- చాకచక్యంగా పట్టిన ప్రాణదార చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జిమ్ సంతోష్




**భద్రాద్రి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో, బుధవారం మధ్యాహ్నం, ఎస్పీ ఆఫీసు ఆవరణలో పాము కలకలం సృష్టించింది. పాము రావడంతో వెంటనే సమాచారం అందుకున్న ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ వెంటనే వెళ్లి దానిని చాకచక్యంగా పట్టుకుని ప్రదర్శిస్తూ దాని గురించి ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ తో పాటు అధికారులకు వివరించారు, అదే క్రమంలో ప్రపంచ ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్‌కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ పర్యావరణంలో వన్యప్రాణులైన సర్పాలు కూడా భాగమేనని వాటి గురించి అవగాహన అవసరమని అందుకు కృషి చేస్తున్న ప్రాణదార ట్రస్ట్ సంతోష్ ను అభినందించారు. అదేవిధంగా జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్లాంటేషన్ గుంతల తవ్వకాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్




**పెద్దపల్లి,జూలై 03:(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటేందుకు తవ్వుతున్న గుంతలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటే సమయంలో రోడ్డుకు ఇరువైపులా కొంత స్థలం విడిచిపెట్టి మొక్కలు నాటాలని, దానికి అనుగుణంగా గుంతలు తవ్వాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాల వద్ద, వైర్ల క్రింద మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వరాదని అదనపు కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటన లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, పెద్దపల్లి ఎంపీడీఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# పేదల గుడిసెలను క్రమబద్ధీకరించి పట్టాలివ్వాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమంబద్ధికరించి ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి శివారులోని గుడేస వాసుల సమావేశం లో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా ఉండటం మూలంగాప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.సిపిఐ ఆధ్వర్యం న సంవత్సర క్రితం పేదలు తిర్లపురం రెవిన్యూ శివారు అసైన్మెంట్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్దీకరించి పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని కోరారు.ఎన్నికల కోడ్ ముగిసినందున కళ్యాణ లక్ష్మి, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కాంగ్రెస్ హామీలైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి కోరారు.ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, కూరాల వీరన్న, మధు, మల్లమ్మ, జానకి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న బీఆర్ఏస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి ...



**మానకొండూరు, జూలై 03,(పిసిడబ్లూ న్యూస్):** మైలారం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు గౌడ్ ఆహ్వానం మేరకు రేణుకా ఎల్లమ్మ తల్లీ సిద్దోగం మహోత్సవ వేడుకలకు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి హాజరై అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాలు సకాలంలో సమృద్ధిగా పడి, పాడి పంటలు పండి పశు సంపదలతో ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటున్నారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు, గుగ్గిళ్ల కార్తీక్ రజక తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయంగా ఎదగాలి...

- ఎంపీపీ మమత దుర్గ ప్రసాద్ ను ఘనంగా సన్మానించిన నంది అవార్డు గ్రహీత జి అంబాల ప్రభాకర్ (ప్రభు )



**జమ్మికుంట,జులై03(పిసిడబ్ల్యూ న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా జమ్మికుంట మండల ప్రజలకు విశేష సేవలను అందించిన ఎంపీటీసీలు నేడు పదవి కాలం చివరి రోజు కావడంతో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయగా నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మండల ఎంపీపీ దొడ్డి మమత దుర్గ ప్రసాద్ , మండల కో ఆప్షన్ యం.డి రఫీ, మడిపల్లి యం.పి.టీ సి సభ్యురాలు నేరెళ్ళ వసుందర లకు పూల మాల వేసి శాలువల తో ఘనంగా సన్మానించి వారి విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందించారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అంచలంచలుగా ఎదుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కో ఆప్షన్ నెంబర్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సత్సంగ్ కార్యక్రమ నిర్వాహకుడు బోలె బాబాను వెంటనే అరెస్టు చేసి విచారించాలి

- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్
- నేషనల్ కోఆర్డినేటర్ చార్వాక డిమాండ్

**హైదరాబాద్, జులై03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తర ప్రదేశ్‌లోని హథ్రాస్ జిల్లా ఫుల్ రయీ గ్రామంలో భోలే బాబా దర్శనం కోసం, అతని పాద దూళి కోసం వచ్చిన భక్తులు మట్టినీ సేకరించే ప్రయత్నంలో జూలై 2 మంగళవారం జరిగిన తొక్కిసలాటలో 121 మంది మరణించడం, సుమారు 300 మంది గాయపడిన సంఘటన అత్యంత విషాదకరమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నేషనల్ కోఆర్డినేటర్ చార్వాక ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మరణించిన వారిలో ఎక్కువ మంది మహిళలు మరియు చిన్నారులు ఉన్నారన్నారు. సంఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినందున సత్సంగ్ కార్యక్రమం నిర్వాకుడు బోలె బాబాను వెంటనే అరెస్టు చేసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీలో ఈవెంట్ ఆర్గనైజర్ లను మాత్రమే చూపించడం బోలె బాబాను ఈ కేసు నుండి తప్పించడానికి పోలీసులే సహకరిస్తున్నారని ఇటువంటి చర్య రాజ్యాంగ విరుద్ధం అన్నారు. సత్సంగ్ కార్యక్రమానికి 80 వేల మందికి అనుమతి ఉందని కానీ ఆ కార్యక్రమంలో రెండు లక్షల 50 వేల మంది పాల్గొన్నందున ఈవెంట్ ఆర్గనైజర్ లను బాధ్యులను చేయడం తగదన్నారు. మరణించిన వారి కుటుంబాలకు సత్సంగ్ సంస్థ నుంచి పది లక్షల రూపాయలు, గాయపడిన వారికి ఐదు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వేలాదిమంది భక్తులు వస్తారని తెలిసినా తగిన ఏర్పాట్లు నిర్వాహకులు చేయలేదన్నారు. సంఘటనకు సత్సంగ్ నిర్వాహకులు బోలె బాబా పూర్తి బాధ్యత వహించాలన్నారు.ఈ సంఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది.



# లయన్స్ క్లబ్ అఫ్ గంగాధర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం







**గంగాధర, జూన్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈ రోజు లయన్స్ క్లబ్ గంగాధర ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని అతి పెద్ద గ్రామ పంచాయతీ అయినా గర్శకుర్తి లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది.. ఇట్టి కార్యక్రమం ను శ్రీ సత్య సాయి సేవ సమితి గర్శకుర్తి వారి సహకారం తో 95మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇందులో 28 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున వారిని లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కి తరలించడం జరిగినది. వీరికి రక్త పరీక్షలు చేసి రేపు ఆపరేషన్ చేసి మరుసటి రోజు తిరిగి గర్శకుర్తి లో రేకుర్తి హాస్పిటల్ వారి బస్సు లో తీసుకరావడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శ్రీరాం శ్రవణ్ ,ప్రధాన కార్యదర్శి లయన్ పోలు సమ్మయ్య ,కోశాధికారి లయన్ వడ్లకొండ బుచ్చి రాములు , జోన్ చైర్ పర్సన్ లయన్ గుర్రం బాబు రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ వన్ గుడి అనంత రెడ్డి , బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉడుత శ్రీనివాస్ అల్లా విజేందర్ రెడ్డి మరియు శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు కంటం నర్సయ్య, లక్ష్మిరాజాం కీ శాల్వా తో సన్మానం చేసారు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.


## యూత్ కాంగ్రెస్ నేతల తరపున సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వాళ్లపై కేసు నమోదు...










Telangana State Police Department

Reception Centre Acknowledgement

Police Station : Karimnagar I TN District : Karimnagar

Acknowledgment Number : KNR/KRMNGR1TN_KAR/030724/00698

Date & Time of Submission : 03/07/2024 18:29:10

Applicant Name : Rahaman Service Name : Petition

Applicant Contact No : 8374424594 Sub Service : Crime Related Petitions

Issue Authority

Contact the Below Officers for any Assistance

| | Office Number | Mobile Number |
|---|---|---|
| SHO | 8331940591 | |
| DCP | 9440795111 | |

Abdul Rahaman
Jul 03, 2024, 18:33

**కరీంనగర్ టౌన్,జులై 03(పిసి డబ్ల్యూ న్యూస్):** శ్రీత గౌరవనీయులైన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వన్ టౌన్ గారికి సోషల్ మీడియాలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మీద విష ప్రచారం చేస్తున్న వారి మీద కఠిన చర్యలు గురించిపై విషయంపై పురస్కరించుకొని మనవి చేయునది ఏమనగా ప్రతిపక్ష నేత ఎంపి రాహుల్ గాంధీ ఫేస్ పై షూ సింబల్ పెట్ ఫేస్బుక్లో ప్రచారం చేస్తున్న వారిపై మరియు ఫేక్ న్యూస్ ప్రచారాలు చేస్తున్న మరి ప్రతిష్టను దిగజర్చేలా చేసే పారి పై చర్యలు తీసుకోవాలని అని మనవి ఇలాంటి పోస్టు ఎవరైనా పెడితే వాళ్ళ పై చర్యలు తీసుకోవాలి దిగుడు సుబ్బారావు అనే వ్యక్తి సోషల్ మీడియాలో ఈ పోస్ట్ చేస్తుండు అలాగే వేరే వ్యక్తులు దీన్ని షేర్ చేయడం జరుగుతుంది వాళ్లందరిపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ పక్షాన విజ్ఞప్ ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి ధర్నా సింగ్ గంగుల దిలీప్ మమ్మద్ సలీం మహమ్మద్ ఇమ్రాన్ సత్తయ్య అబూ పాల్గొన్నారు.

# వాడి పారవేసే “ప్లాస్టిక్”ని నివారించండి పర్యావరణాన్ని రక్షించండి

- సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్



**ఖమ్మం, జూలై 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదం ఉందని కనుక అందరం కలిసి ప్లాస్టిక్ సంచుల వాడకని నిషేధించడం అని ప్లాస్టిక్ బ్యాగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డా. కడవెండి వేణుగోపాల్ పిలుపునిచ్చారు . ఒకప్పుడు ప్లాస్టిక్ వరం . ఇప్పుడుమాత్రం జీవరాశికి శాపం . ప్లాస్టిక్ కవర్ల వాడకం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది . దాని వల్ల ప్లాస్టిక్ చెత్త పెరిగిపోయింది . చివరకు అది మానవాళికి ముప్పు కలిగించే వాతావరణ కాలుష్యం కలిగిస్తుంది . ఒక లెక్కప్రకారం ఒక బ్యాగ్ ను మనం 25 నిమిషాలకంటే ఎక్కువ సేపు వాడం . వాడిన తర్వాత పడేస్తాం.అదిచెత్తలోకి చేరుతుంది. కుళ్లిపోయిమట్టిలో కలిసి పోయేందుకు 100 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని అన్నారు . భావితరాల భవిష్యత్తు కోసం కనీసం మనమైన మన వంతు సహకారం అందించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిద్దాం .

## గోర్ బంజారా సాంప్రదాయ పండుగలకు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించి నిధులు కేటాయించాలి



**ఖమ్మం, జూలై 4 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** గోరు బంజారా జనాభా గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో ఉందని మా గిరిజన సాంప్రదాయ పండుగలు అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం , సీతల్లా (గొడ్ల దాటుడు) పండుగ , తీజ్ (బతుకమ్మ,) పండుగలను ఘనంగా నిర్వహించుటకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండానకు ఒక లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ నిధులను మంజూరు చేసి, మరియు అట్టి పర్వ దినములలో ప్రభుత్వ సెలవును కూడా ప్రకటించగలని హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రతినిధిగా హాజరైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి , ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ , జాతీయ ఎస్టి కమిషనర్ మెంబర్ జథోడ్ హుస్సేన్ నాయక్ లకు గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.లచ్చు నాయక్ , ట్రెజరర్ ధరావత్ రాములు , ఉపాధ్యక్షులు బి. కోటేశ్వరరావు , కార్యదర్శిలు ఎన్.శ్రీనివాస్ , బి.కిరణ్ సింగ్ , సలహాదారులు ఎం.కేవల్ బాబు , జిల్లాల అధ్యక్షులు ఎం.బాలు సింగ్ , బి.దేవులా , డి.సైదులు , జిల్లాల నాయకులు కె.రాములు , బి.బాలాజీ , బి.దేవేందర్ , టి.రవీందర్ , హరిలాల్ తదితరు పాల్గొన్నారు.

# పద్మశాలిల అంతా ఐక్యమత్తంగా ఉండి సంఘం అభివృద్ధికి తోడ్పడుదాం



**ఖమ్మం, జూలై 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నేడు జల్లా లక్ష్మీనారాయణ అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి ఆహ్వానాన్ని గౌరవించి వారితో కలిసి నడవాలని నిర్ణయించుకుని అభ్యుదయ పద్మశాలి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘంతో కలిసి పనిచేస్తానని తెలియజేసారు. కమర్థపు మురళి , శ్రీ జల్లా లక్ష్మీనారాయణ రాష్ట్రంలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకుంటాం అని తెలియజేశారు . ఇట్టి సమావేశంలో ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ బొమ్మ రాజేశ్వర రావు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ , ఖమ్మం నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ , బండారు శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా పద్మశాలి విశ్రాంత సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల్ రావు , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ తదితరులు జల్లా లక్ష్మీనారాయణ ని స్వాగతించారు .

# అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం, జూలై 4 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం నగరంలో బుధవారం 46వ డివిజన్ జూబ్లీపుర లో బాలింతలు , గర్భిణి స్త్రీల సౌకర్యం కోసం తన డివిజన్ పరిధిలోని ఏడు అంగన్వాడీ కేంద్రాలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి తన జన్మదిన సందర్భంగా స్వంత ఖర్చులతో 35 కుర్చీలను వితరణ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు వారి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్థాలు అందిస్తారని , క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు . అంగన్వాడి కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు . వారి సూచన మేరకు గర్భిణీల కు , బాలింతల సౌకర్యం కోసం 35 కుర్చీలు అందించామని రానున్న కాలంలో మరింత సేవ చేస్తామని వారు తెలిపారు . ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు . సీడీపీఓ కవిత మాట్లాడుతూ కార్పొరేటర్ వైష్ణవి డివిజన్ ప్రజల కోసం అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ చేయడం అభినందనీయమన్నారు . ఈ కార్యక్రమంలో సీడీపీఓ కవిత , సూపర్ వైజర్ సత్యశీల , అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి , రమాదేవి , శ్రీలత , శోభ , రేణుక , సంధ్య మరియు డివిజన్ మహిళలు పిల్లలు పాల్గొన్నారు .

# కేంద్రం కార్మిక వ్యతిరేక పెట్టుబడిదారుల అనుకూల ప్రభుత్వం

**● రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, కోదండరాం**




**హైదరాబాద్, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి సర్కార్ కార్మిక హక్కులను కాలరాస్తూ పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తుందని ప్రొఫెసర్ కోదండరాం మరియు ప్రొఫెసర్ హరగోపాల్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విప్లవ కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మరియు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కార్మిక వర్గం ఎంతో గొప్ప విరోచితమైన పాత్రను నిర్వహించారన్నారు. సింగరేణి ప్రైవేటీకరణన ఒక సింగరేణి కార్మికులకే పరిమితమైనది కాదనీ ఇది తెలంగాణ సమాజానికి నష్ట ధాయకమని గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సింగరేణి పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో నడుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు తప్ప, అధికారంలోకి రాగానే ప్రవేటీకరణకు ఆద్యం పోస్తున్నారని ఆయన మండిపడ్డారు. అంతకుముందు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెరగట్టయ్య, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్, ఐ ఎఫ్ టి యు నుండి విమలక్క, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ ప్రధాన వక్తలుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు నీరటి రాజన్న, ఐ కృష్ణ, జక్కుల నారాయణ, జె సీతారామయ్య, పెద్దపల్లి సత్యనారాయణ,పోచమాల్లు, చాంద్ పాషా,యం రాయమల్లు,ఈ నరేష్, శ్రీనివాస్, కుమారస్వామి,ఎస్ మల్లేష్, సారయ్య, ఏడుకొండలు,దావు రమేష్ ,ఎం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.




# అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్యయాత్నానికి కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి..!

**● దళిత పోలీస్ అధికారుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదుద ● పోలీసు ఉన్నతధికారులు దళిత అధికారుల పట్ల ఈ వివక్ష వీడాలి ● రక్షకభటులకే రక్షణ లేకపోతే ఎలా..? ● తక్షణమే సీఐ జితేందర్ రెడ్డిని, సిబ్బందిని సస్పెండ్ చేయాలి, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలకు సిద్ధం..!**

**● తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ**



**వరంగల్ ప్రత్యేక ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ రెండు రోజుల క్రితం మహబూబాబాద్ లో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యయాత్నానికి పాల్పడ్డారని, ప్రస్తుతం హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చావుతో పోరాడుతున్నడని, తన స్థితికి కారణం అయిన అక్కడే పని చేస్తున్న సీఐ జితేందర్ రెడ్డి ఇతర సిబ్బంది వేధింపులే అని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ తెలిపారు. సీఐ జితేందర్ రెడ్డి ని,ఇతర సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై తక్షణమే డిజిపి స్పందించాలని కోరారు. సీఐ వేధింపుల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. పోలీస్ వ్యవస్థలో దళిత అధికారుల పట్ల వేధింపులు, వివక్షతలు పెరిగాయని అన్నారు. దళిత అధికారులకు సరైన పోస్టింగ్ లు కూడా ఇవ్వడం లేదని ఒక వేల ఇచినట్లైతే అశ్వరావుపేట పరిస్థితులే ఉంటున్నాయని అన్నారు తక్షణమే సీఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త నిరసన లకు దిగుతామని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ హెచ్చరించారు.

# కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన పాలకొయ్య తండా కుటుంబాలు

**● పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిస్కారం కోసం కలిసి పనిచేద్దాం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడెం, పాల్వంచ పట్టణం, పాలకొయ్య తండా బస్తీకి వంద కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీలో చేరాయి. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో బుధవారం జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణ పెరుగుతోందని, ప్రజలకు అనునిత్యం అందిస్తున్న ఫలితంగానే సిపిఐని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిస్కారమే అంతిమ లక్ష్యంగా పార్టీ శ్రేణులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకానికి, ఆశలకు అనుగుణంగా ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. కాగా పాలకొయ్యతండాకు చెందిన నూనావత్ శంకర్, వీరాస్వామి, చంటి, సేవాలాల్, శ్రీరామ్, సుశీల, నరసింహ తదితరుల నేతృత్వంలో వంద కుటుంబాలు సిపిఐలో చేరగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, జిల్లా సమితి సభ్యులు అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, గెద్దాడు నగేష్, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, బరిగేల సంపూర్ణ, ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతు బంధు పథకంపై రైతుల సలహాలు సూచనలు...

**● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం: ఎమ్మెల్యే కోరం కనకయ్య**




**బయ్యారం, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** గత తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు పథకం అమలుపై మండల సొసైటీ రైతులను జనరల్ బాడీ సమావేశమును సొసైటీ అధ్యక్షుడు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు హాజరైనారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ సన్న కారు , మధ్యతరగతి రైతులు ఐదు నుండి పది ఎకరాల్లోపు వ్యవసాయం సాగు చేసే రైతులను గుర్తించి రైతుబంధు ఇవ్వాలని సూచించారు. బయ్యారం మండలం లో గిరిజనేతర రైతులు 50 సంవత్సరాల నుండి తమ సొంత భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలకు నోచుకోలేదని వారికి పట్టాలు ఇవ్వాలని,సొసైటీలో గతంలో లోన్ తీసుకున్న వారు మండల తాహశీల్దార్ అనుమతితో సాగు రైతులకు రుణమాఫీ వర్తింప చేయాలని సలహాలు, సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొన సాగుతుందని మీరిచ్చే సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన, గిరిజనేతర రైతులకు కూడా పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రైతుబంధు పథకంపై తన మనసులో మాటను 10 ఎకరాల్లోపు రైతులకు రైతుబంధు పథకం వర్తింపచేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## జగ్గు తండా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే..



అనంతరం జగ్గుతండా గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు. బాలుర హైస్కూల్లో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటారు. అదే విధంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించి అక్కడ వార్డుల్లో ఉన్న రోగులతో వైద్యం ఎలా అంతుం దని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికారి వెంకటేశ్వర రావు,డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్,ఎంపిడిఓ శ్రీనివాస్ రావు,సోసైటి డైరెక్టర్ లు బాస్కర్ ,వేల్పుల శ్రీను ,బండారు మల్లయ్య ,నాగమణి ,కేతమల్లు ,శ్రీనివాస్ ,ఎంపిటీసీలు శైలజ , కుమారి , నాయకులు ప్రబాకర్ రెడ్డి , వెంకటపతిలు పాల్గొన్నారు.

# జడ్పీటిసి, ఎంపిటిసిలకు సామూహిక పదవి విరమణ సన్మానం

**● జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్**



**టేకుమట్ల, జులై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం పి ఎం ఆర్ ఆర్ గార్డెన్ లో జెడ్పిటిసి, ఎంపిటిసిల పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సమూహికంగా ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీయొక్క పదవి విరమణ మాత్రమే కానీ మీ యొక్క సేవలు కాదు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయి, ఉండాలని వారు అన్నారు. ప్రజలు పనిచేసే వారికే పట్టం కట్టాలని పదవి కట్టబెట్టాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు వారు మాట్లాడిన తీరు అక్కడ ప్రజలకు ఆనంద పరిచాయి. అనంతరం మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ మీ యొక్క పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తాయి కానీ మీ మనసులోని ప్రజలకు చేసే సేవలు పూర్తికాలేదు పదవి ఉంటే మాత్రమే చేస్తాము అనేది కాదు పదవి లేకుండా ప్రజలకు సేవ చేయొచ్చు అని అన్నారు. ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా ప్రజల కోసం చేసేవారు భారత దేశంలో చాలా స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి వారిని చూసి పదవే కావాలి అనుకుంటే సేవ చేయలేము కానీ మనసులో ప్రజల కోసం పదవి లేకున్నా ప్రజ లకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి కాబట్టి పదవి అనేదివిరమణ మాత్రమే కానీ సేవ మాత్రం కాదు అని అన్నారు.

# ఓదెలలో ఘనంగా మడలేశ్వరుని బోనాలు





**ఓదెల,జులై 03:(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో రజకుల ఆరాధ్య దైవమైన మడలేశ్వరుని కి ప్రతి సంవత్సరం రజకులు బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం బుధవారం మడలేశ్వరునికి రజకుల ఇంటింటి నుండి బోనాలతో డబ్బు చప్పుల మధ్యలో అంగరంగ వైభవంగా ఆలయానికి చేరుకొని పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నాయకులను సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మేడ్చుల్మల చంద్రయ్య అదేవిధంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మడలేశ్వరునికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని పిల్ల పాపలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారందరికీ మడలేశ్వర స్వామి అండదండలు ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు సంఘం సభ్యులకు మహిళలకు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి బోడాకుంట లక్ష్మి చిన్న స్వామి, ఆలయ కమిటీ డైరెక్టర్ డాక్టర్ సతీష్ సంగం గౌరవ అధ్యక్షులు మడికొండ వీరయ్య, సంగం అధ్యక్షులు మేడ్చల్మల చంద్రయ్య, ఉపాధ్యక్షులు రామడుగు వెంకటేష్, సంఘం పెద్ద మనుషులు రామడుగు రాములు, చాతల్ల రామస్వామి, చాతల్ల సమ్మయ్య, రామడుగు చంద్రయ్య, సంగం సభ్యులు రామడుగు కృష్ణ, రామడుగు బుచ్చయ్య, రామడుగు మల్లయ్య, రామడుగు బుచ్చయ్య, చాతల్ల శ్రీనివాస్, మడికొండ సదానందం, కొత్తపల్లి రాజేశం, రామడుగు మొండి, పైడిపల్లి రమేష్, శాతర్ల రవి, శాతల్ల హరీష్, శాతల్ల విష్ణు, శాతల్ల కుమార్, రామడుగు శ్రీనివాస్, శాతల్ల కుమారస్వామి, శ్రీనివాస్, వెంకటేష్, శ్రావణ్, రామ్, సురేష్, అవినాష్, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మినీ బస్ షల్టర్‌ను ఏర్పాటు చేయాలి



**హసన్‌పర్తి, జులై 03(పిసిడబ్ల్యు న్యూస్):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా మోడల్ స్కూలుకు వచ్చే విద్యార్థులు, స్కూల్ సమీపంలోని మెయిన్ రోడ్ వద్ద ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ మార్గమధ్యలో ఆగవలసిన సందర్భంలోవర్షం కురిసిన, లేదా ఎండ తీవ్రత ఉన్న బస్సు వచ్చేంత వరకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం రోడ్డు ప్రక్కన ఉన్న చెట్ల క్రిందకు వెళ్లవలసి వస్తుంది, భారీగా కురిసే వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ వర్షానికి విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలు సైతం తడుస్తున్నాయి. ఈ సమస్యను అర్థం చేసుకొని, విద్యార్థుల సౌకర్యార్థం, వారి రక్షణ కొరకు మెయిన్ రోడ్డు ప్రక్కన మినీ బస్సు షెల్టర్ మరియు రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయగలరని సంబంధిత అధికారిని కలిసి ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ , ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మరియు సుమన్, డి ఎస్ యు రీజనల్ ఇన్చార్జి పూరెల్ల విష్ణు, మరియు ఆదిత్యా రామ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**తొర్రూర్ ప్రతినిధి, జులై 3 (పీసీడబ్ల్యు న్యూస్):** ప్రజాసేవయే ధ్యేయంగా ప్రజలకు సేవ చేసిన తొర్రూర్ మండల ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం బుధవారంతో ముగిసిపోయింది. పలు గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు ప్రభుత్వం వారికి ఇచ్చిన పదవులను సమగ్రవంతంగా పూర్తి చేసి ప్రజల చేత మెప్పు పొందిన వీరికి ఐదు సంవత్సరాల పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ ,ఎంపీటీసీలను పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో వీరందరినీ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో వీరిని శాలువాలతో సన్మానించి పదవి కాలానికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మండలంలోని హాలో గ్రామాల ఎంపీటీసీలు వారిని సన్మానించే కార్యక్రమం మా చేతుల మీదుగా జరగటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పదవి విరమణ అనేది ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు వస్తూనే ఉంటుందని గుర్తు చేశారు. వారికి ఇచ్చిన పదవీ కాలాన్ని సమర్థవంతంగా పూర్తిచేసుకు న్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీటీసీలు వీరితోపాటు ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**చిట్యాల, జులై 1(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ లో పాలకవర్గ సభ్యులైన ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమా వేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సత్యనారాయణ రావు హాజరై సభ్యులందరినీ శాలువా మిమొంటోలతో సత్కరించారు ఈ సమావేశంలో పాల్గొన్న చిట్యాల మండలకో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో మండల కార్యక్రమాలలో సహకరించిన ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి గారికి ఎంపిటిసి సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# రైతు బంధు జనరల్ బాడీ సమావేశంలో సొంత పార్టీ పైనే విలక్షణమైన వ్యాఖ్యలు

● మాజి సర్పంచ్,సొసైటీ డైరెక్టర్,విమర్శలు




**బయ్యారం, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుబంధు పథకం పై రైతుల సలహాలు,సూచనలు చేయుటకు జనరల్ బాడీ సమావేశం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు లు ముఖ్య అతిదులు గా పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు పోలబోయిన వెంకటేశ్వర్లు,ఉప్పలపాడు గ్రామ సొసైటీ డైరెక్టర్ కేతమల్లు మాట్లాడుతూ రైతుబంధు పథకంపై సలహాలు,సూచనలు చేయకుండా మండలం మండలంలోని సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్ బయ్యారం చెరువుకు కలిపి మండలంలోని పలు చిన్న చెరువుల గుండా తులారం ప్రాజెక్టు అభివృద్ధికి కాలువలు వచ్చే విధంగా నాయకులకు కృషి చేయాలని పూర్తిగా ఏజెన్సీ మండలంలో రైతులకు రెండు పంటలు పండే విధంగా కృషి చేయాలని,జూన్ మాసంలోనే రైతులకు రైతు బందు ఒకేసారి 15 వేలు ఇవ్వాలని,పురుగు మందుల, విత్తనాలు,ఎరువుల రేట్లు పెరిగాయని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పై పరోక్ష విమర్శలు చేస్తూనే,,,మా సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎదుట పరోక్ష విమర్శల సూచనలు చేయడంతో రైతులు అవాక్కయ్యారు.అక్కడే స్టేజీపై ఉన్న మూల మధుకర్ రెడ్డి అతనిని వారించి ఇది సందర్భం కాదని,నీటి సమస్యపై మరో కార్యక్రమం నిర్వహిస్తామని, రైతు బంధు పై మాత్రమే మాట్లాడమని సూచించారు. దీనితో అక్కడికి వచ్చిన మండల రైతులు కాంగ్రెస్ పార్టీలోనే రెండు వర్గాల నాయకులు భిన్న వాదనలు వినిపించడం ఏమిటని రైతులు చర్చించుకోవడం జరిగింది.ఈ జనరల్ బాడీలో సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ డిసిసి అధికారి వెంకటేశ్వరరావు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం అమలుపై డిజిపి ప్రత్యేక సర్క్యులర్ జారీ చేయాలి. అట్రాసిటీస్ ప్రివెన్షన్ ఫోర్స్



**హైదరాబాద్, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సభ్యులు శ్రీ కొంకటి లక్ష్మీనారాయణ గారిని కలిసిన నేషనల్ అట్రాసిటీస్ ప్రివెన్షన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర శాఖ మరియు ప్రజాసంఘాల ప్రతినిధి బృందం కలసి జులై 1 నుండి కొత్త చట్టాల పేరుతో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నిర్వీర్య అవకాశాలను కమిషన్ దృష్టికి తేవడం జరిగింది. పోలీస్ మరియు ప్రజా ఆర్డర్ భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్లోని అంశం ఎస్సీ, ఎస్టీలతో సహా పౌరుల శాంతి, భద్రతలు, జీవితాలు మరియు ఆస్తుల రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుంది. గత 21 డిసెంబర్, 2023న ఉభయ పార్లమెంటులలో ఆమోదం పొంది 25, డిసెంబర్, 2023న రాష్ట్రపతి సంతకంతో జులై 1, 2024 నుండి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినీయం 2023 అమలులోకి రావడం జరిగింది.ఈ నేపథ్యంలో ప్రతేక చట్టమైన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం 2015 అమలుపై సమాజంలో తీవ్ర ఆందోళన మొదలైనది. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన నేరాలను కూడా ప్రాథమిక విచారణ జరిగిన అనంతరం ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తారా? నిందితుని అరెస్ట్ ఉన్నత అధికారుల అనంతరం చేస్తారా? అసలు ఈ చట్టం ఎలా అమలు చేస్తారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ కొత్త చట్టాలు అన్ని జనరల్ చట్టాలు కానీ ఎస్సీ, ఎస్టీ అత్యచార నిరోధక సవరణ చట్టం ప్రత్యేక చట్టం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 5 ప్రకారం ఈ కోడ్లోని ఉన్న ఏదీ విరుదమైనా నిర్దిష్ట నిబంధన లేనప్పుడు ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా ప్రత్యేక లేదా స్తానిక చట్టాన్ని ప్రభావితం చేయదు. అనగా జనరల్ చట్టాలను ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ చట్టానికి ప్రభావితం చేయదు. అంతేగాక ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 20 ఇతర చట్టములను అధిగమించి ప్రవర్తించరాదు. ఈ చట్టంలో స్పష్టంగా నిబంధించినట్లు తప్ప ఈ చట్టంలోని నిబంధనలు ప్రభావితం చేసి ఈ చట్టంలోని వాటికి ఏ విధమైన వైరుధ్యాలు ఉన్నప్పటికి ఏ ఇతర చట్టాలలో ఏదైనా ఉన్నప్పటికి ప్రస్తుతం అమలులో ఉన్న లేదా ఆచారం, వాడుక లేదా న్యాయపరంగా ఏ వాద్యంలో ఉన్నప్పటికీ ఈ చట్టంకు వర్తించదు.కావున ఎస్సీ, ఎస్టీల పట్ల సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తో సంబంధిత అన్ని పోలీస్ విభాగాలకు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలను ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం2015 ను మాత్రమే అమలు చేసే విధంగా ఓ ప్రత్యేక సర్క్యులర్ ను జారీ చేయుటకై తమరి ద్వారా ఆదేశాలు ఇచ్చి ఈ ప్రత్యేక చట్టాన్ని గౌరవించగలరని విజ్ఞప్తి చేయడం జరిగిందిసానుకూలంగా స్పందించిన కమిషన్ సభ్యులు కొనుకటి లక్ష్మీనారాయణ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి కమిషన్ కార్యదర్శి తో వెంటనే తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారికి ఎస్సీ ఎస్టీ చట్టం అమలుపై స్పష్టమైన సర్క్యులర్లు జారీ చేయాలని కోరుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుబత్తుల రామ్ ప్రసాద్‌రాష్ట్ర అధ్యక్షులునేషనల్ అట్రాసిటీస్ ప్రివెన్షన్ ఫోర్స్.(బోయిని ఎల్లేష్ మాదిగ) సభ్యులు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ, హైదరాబాద్. సీనియర్ దళిత నాయకులుబి- శంకర్, జి శ్రీను,వున్నాను.

# వర్షాకాలంలో ముంపుకు గురైె ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**బుధవారం రోజున సాయంత్రం హనుమకొండ లోని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్టు, హుజరాబాద్ రోడ్డు, మాదారం కాలని, బంధం రోడ్ ప్రాంతాలు వర్షాకాలంలో ముంపుకు గురైె ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యగా శాశ్వత పరిష్కారం చేపట్టేందుకు వీలుగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా, నియోజకవర్గ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు కస్తూర్బాగాంధి హాస్టల్ వర్కర్స్ సమస్యలపై వినతి







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రగతిశీల కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్‌టియు అనుబంధం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ హాస్టల్ ల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి షేక్. యాకుబ్ షావలి, ప్రగతిశీల (కేజీబీవీ) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్స్ తమ కన్న బిడ్డల్ని వదిలి కుటుంబానికి ఆసరా అయితదని కేజీబీవీ హాస్టల్లో పనిచేస్తున్నారు. కోడికూత కంటే ముందే తమ పనులను సక్కపెట్టుకొని హాస్టల్ లో చదివే విద్యార్థినులకు రుచికరమైన భోజనం అందించడం కోసం 12 గంటల శ్రమకు ఓర్చి పనిచేస్తున్నా తగిన ప్రతిఫలం దక్కక వారి కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు అని అన్నారు. కే జీ బీ వీల లో పనిచేస్తున్నటువంటి నాన్ టీచింగ్ సిబ్బందికి బేసిక్ పేని నిర్ణయించి వేతనాలు చెల్లించాలని అన్నారు.గడచిన పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ మహిళా కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. విద్యార్థినులకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తక్షణమే స్పందించి వారి బాగోగులు చూసే anmలకు మూడు నైట్ డ్యూటీ లను తగ్గించాలని అలాగే సెకండ్ ఏ ఎన్ ఎం పోస్టులను కూడా కొత్తగా రిక్రూట్ చేసుకొని వారికి పని భారాన్ని తగ్గించాలన్నారు. పక్క రాష్ట్రంలో ఇదే కేజీబీవీ లలో పనిచేస్తున్నటువంటి వర్కర్లకు 17,వేల నుండి 19,వేల వరకు ఇస్తుంటే పోరాడి సాధించుకున్న తెలంగాణలో మాత్రం 9,000 నుండి 13 వేల వరకు వేతనం మాత్రమే ఇవ్వడంచాలా దారుణమని అన్నారు. బాలికల విద్యాభివృద్ధి కోసం కాలేజీలను అప్ గ్రేడ్ చేసిన ఈ ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్రిందిస్తాయి సిబ్బందిని నింపకపోవడం వలన ఉన్న వారిపై పని భారం అధికమవుతుందని అన్నారు కేజీబీవీ లలో పనిచేస్తూ రిటైర్మెంట్ అయ్యేవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని అన్నారు. కేజిబివిలలో పనిచేస్తున్న వారికి చట్టపరమైన ఈపీఎఫ్ , ఈఎస్ఐ మరియు గ్రాట్యూటి వంటి హక్కులు అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను మంజూరు చేయాలన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానమైన వేతనం ఇవ్వాల్సిన ఈ ప్రభుత్వాలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయా అనిఅన్నారు. ఈకాంగ్రెస్ ప్రభుత్వం అయినా కార్మికుల సమస్యలు పట్టించు కోవాలని ఈ ప్రభుత్వం మీద కార్మికులు పోటీ ఆశలతో ఉన్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు.అప్పటి వరకు కనీస వేతనాల జీవో ప్రకారం 26 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న వర్కర్స్ సమస్యలు ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోని ఎడల రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ఈ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన గుణపాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో,ఇప్టు జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి జిల్లా సహా కార్యదర్శి గోపాల్ రావు జిల్లా నాయకులు వేల్పుల రమేష్ రాజశేఖర్ కేజీబీవీ నాన్ టీజింగ్ సిబ్బంది పి సావిత్రి కుమారి రజిత అఖిల అచ్చమ్మ శ్రీదేవి పార్వతి రజిని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

● జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ ● ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి





**పెద్దపల్లి, జూలై 03:(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ప్రభుత్వ అధికారులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రాం చందర్ అన్నారు.బుధవారం జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాంచందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డిసిపి ఎం.చేతన, జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసేర్చ్ అధికారి డి. వరప్రసాద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. గత మార్చి నెలలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఎస్సీ కార్పోరేషన్ క్రింద వివిధ సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీ నిధులపై రాష్ట్ర స్థాయి ప్రిన్సిపాల్ సెక్రటరీకి లేఖ రాయాలని అన్నారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలని అన్నారు. గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహర వివరాలు అందించాలని, నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పరిహారం, ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.అనంతరం పాత్రికేయులతో జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వి.రాం చందర్ మాట్లాడుతూ గత 2 రోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 4 జిల్లాలు పర్యటించి ఎస్సి, ఎస్టీలకు రావాల్సిన పథకాలు సరిగ్గా అమలు చేస్తున్నారా లేదా రివ్యూ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎస్సీ కులాంతర వివాహాల ప్రోత్సాహకాల గత 5 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, దీని పై కమిషన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టి 6 కోట్ల పైగా విడుదల అయ్యేలా చేశామని అన్నారు. అన్యాయం జరిగిన నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి-శాకంబరి నవరాత్ర మహోత్సవముల పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్



**హనుమకొండ ప్రతినిధి, జులై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీభద్రకాళిదేవస్థానం వరంగల్ మహానగరం శ్రీ శాకంబరి నవరాత్ర మహోత్సవములు 06-07-2024 శనివారం రోజున శ్రీభద్రకాళి అమ్మవారికి సహస్రకలశాభిషేకం శాకంబరీ నవరాత్రి మహోత్సం 21నుండి ఆదివారం వరకు పలు విధములైన శాకములచే (కూరగాయలచే) శ్రీభద్రకాళిఅమ్మవారికి శాఖంబరిఅలంకారము మహా వైభవోపేతముగా జరుగును. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ భద్రకాళి అమ్మవారి శాకాంబరి నవరాత్ర మహోత్సవముల కరపత్రాలను ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ శాకాంబరి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. వారితోపాటు ఈ కార్యక్రమములో దేవాలయ ప్రధాన అర్చకులు శేషు, దేవాలయ ఈవో, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బోడ డిన్న, సతీష్, రాహుల్ రెడ్డి, 11వ డివిజన్ అద్యక్షులు గన్నారపు సంగీత్కుమార్, మీడియా మిత్రులు, దేవాలయ కమిటీసభ్యులు, కార్యకర్తలు, భక్తులు, పాల్గొన్నారు.

# పెళ్లయిన వ్యక్తి వేధింపులతో యువతి ఆత్మహత్య

- తండాకు చెందిన భూక్యా సురేష్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు
- ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య



**మరిపెడ,జులై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**మండలంలోని తానంచర్ల గ్రామ శివారు జెండాల తండా లో విషాదం చోటుచేసుకుంది. పెళ్లయిన వ్యక్తి ప్రేమ పేరుతో వేదించడంతో మనస్తాపానికి గురైన బాదావత్ అనూష(20) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం జెండాల తండాకు చెందిన భగవత్ కోట్యా,పార్వతీ దంపతుల కుమార్తె అనూష ను అదే తండాకు చెందిన భూక్యా సురేష్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని,మాయ మాటలతో మోసం చేసి తమ కుమార్తెను ఎవరికి చెప్పకుండా మూడు నెలలు ఎత్తుకుపోయి తాళి కట్టాడని పేర్కొన్నారు.అనంతరం తమ కుమార్తెను విపరీతంగా కొట్టి గుండు కూడా చేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ తర్వాత అతని వేధింపులు భరించలేక తమ కుమార్తె తమ వద్దకు వచ్చిందని,అప్పటినుండి సురేష్ అనూషపై,తమ కుటుంబసభ్యుల పై దాడులకు పాల్పడుతున్నాడని తెలిపారు.మూడు రోజుల క్రితమే ఇంటిపైకి వచ్చి తమపై కత్తితో దాడికి పాల్పడగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినప్పటికీ సురేష్ బుధవారం ఉదయం అనూషను కత్తితో బెదిరించారని తెలిపారు. సురేష్ బెదిరింపులకు మనస్తాపం చెందిన తమ కుమార్తె అనూష ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఫ్యానుకురేసుకుని చనిపోయి ందని తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న మరిపెడ ఎస్సై సంతోష్ విచారణ చేపట్టారు.


# మహిళలు రాజకీయంగా ఎదగాలి: ఎమ్మెల్యే రామచంద్రనాయక్

- ఎంపీపీ అరుణ భాయ్‌ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే




**మరిపెడ,జులై03(పిసి డబ్ల్యూ న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా మరిపెడ మండల ప్రజలకు విశేష సేవలను అందించిన ఎంపీపీ. ఎంపీటీసీలు నేడు పదవి కాలం చివరి రోజు కావడంతో మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మరిపెడ మండలం ఎంపీపీ అరుణ భాయ్ ఎంపీటీసీ లకు సాలువలతో ఘనంగా సన్మానించి వారి విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అంచలంచలుగా ఎదుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందించాలని కోరారు అలాగే మరిపెడ లో వ్యవసాయ మార్కెట్ ఓట్ 100 పడకల ఆసుపత్రి పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధు ప్రియా జడ్పిటిసి శారద వ్యవసాయ అధికారి వీరసింగ్ కొంపెల్లి సత్యనారాయణ రెడ్డి గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నేడు మహాజన సభ సమావేశం ఏర్పాటు



తేది: 01.07.2024.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,లి॥,తొర్రూర్
గ్రామం & మండలం తొర్రూర్ జిల్లా మహబూబాబాద్.

ప్రత్యేక మహాజనసభ సమావేశం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.లి॥ తొర్రూర్ యొక్క గౌరవ కార్యవర్గ సభ్యులకు మరియు గౌరవ సంఘ సభ్యులకు తెలియచేయునది. ఏమనగా తేది. 04.07.2024 గురువారం రోజున మధ్యానం 2 గంటలకు అధ్యక్షులు శ్రీ కాకిరాల హరిప్రసాద్ రావు గారి అధ్యక్షతన ప్రత్యేక మహాజనసభ సమావేశం తొర్రూర్ రైతువేధిక నందు నిర్వహించబడును.
కావున సమస్త గౌరవ కార్యవర్గ సభ్యులు మరియు గౌరవ సంఘ సభ్యులు మీ యొక్క అత్యంత విలువైన సమయాన్ని వీలు కల్పించుకొని ,ఇట్టి సమావేశమునకు హాజరు కాగలరని కోరుచున్నాము.

MC ఎజెండా:

1. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయుచున్న రైతుబంధు పథకముపై చర్చ, మరియు ఈ పథకం అమలుపై సంఘ సభ్యుల యొక్క అభిప్రాయాలు మరియు సలహాలు స్వీకరించుట.

Sd/-
సంఘ కార్యదర్శి.

దీని ప్రతులు:

- శ్రీయుత గౌరవ DCO-మహబూబాబాద్ గారికి.
- శ్రీయుత గౌరవ WDCCB- మేనేజర్ తొర్రూర్ గారికి.
- శ్రీయుత గౌరవ సంఘ పాలకవర్గ సభ్యులకు గార్లకు.
- శ్రీయుత గౌరవ మండల వ్యవసాయ అధికారి గారికి.
- శ్రీయుత గౌరవ తొర్రూర్ మరియు పెద్దవంగర గ్రామ వ్యవసాయ అధికారి గార్లకు.

**తొర్రూర్ ప్రతినిధి,జులై03(పిసి డబ్ల్యూ న్యూస్):**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో నేడు గురువారం 2 గంటలకు అధ్యక్షుడు కాకిరాల హరిప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక మహాసభ సమావేశాన్ని తొర్రూరు రైతు వేదిక భవనంలో నిర్వహించబడుతుంది. ప్రాథమిక వ్యవసాయ సహకారతొర్రూర్ గౌరవ కార్యవర్గ సభ్యులకు గౌరవ సంఘ సభ్యులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. మీ అత్యంత సమయాన్ని వీలు కల్పించుకొని ఈ సమావేశానికి హాజరుకావాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు పథకం పై చర్చ ఈ పథకం అమలుపై సభ్యుల అభిప్రాయాలు సలహాలు స్వీకరించడం జరుగుతుందని పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

# ఎంపీపీ. జడ్పీటిసి, ఎంపిటిసిలకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో....











**సంగెం, జులై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనం చేసిన పనుల ద్వారా సమాజంలో గుర్తింపు గౌర వం పొందాలి కానీ, పదవితో కాదని నీతి నిజాయితీ నిబద్ధతతో సేవ చేస్తే ప్రజలలో మంచి పేరు వస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండలం ఆశాలపల్లి గవిచ॑ర్ల మెయిన్ రోడ్ లోని ఉన్న కూచన గార్డెన్స్ లో బుధవారం సంగెం ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగెం మండల పరిషత్ ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని వారిని సత్కరించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..అన్ని బలాల కంటే ప్రజాబలం గొప్పదని,కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్ర సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు.మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, విజయ వంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామనీ ఆయన తెలిపారు.ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు .భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎంపీపీ, జడ్పిటిసి ఎంపీటీసీలు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు.రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేస్తూ,రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందుతూ, పదవులకు వన్నె తేవాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఎంపిపి కందగట్ల కళావతి,నరహరి, వైస్ ఎంపిపి మల్లయ్య, జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసిలు సుమలత, రాణి,మల్లయ్య, సంపత్ రెడ్డి, నరసింహస్వామి, రజిత, బాలకృష్ణ, దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, ఎంపీడీవో రవీందర్ తహశీల్దార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ప్రత్యేక మహాజనసభ




**చిట్యాల, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి అధ్యక్షతన బుధవారం అత్యవసర మహాజనసభ నిర్వహించారు. రైతు భరోసా అమలుపై రైతుల యొక్క సూచనలు సలహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 176 మంది రైతులు పాల్గొన్నారు. ఇందులో 10 ఎకరాల భూమి వరకు రైతు భరోసా అమలు చేయాలని కావాలన్న వారు 110 మంది రైతులు ఐదు ఎకరాల వరకు రైతు భరోసా అమలు కావాలన్న వారు 46 మంది రైతులు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరిన వారు 4 గురు భూమి సాగు చేసే రైతులకే రైతు భరోసా ఇవ్వాలని కోరిన వారు ఇద్దరు పెద్ద భూస్వాములకు రైతు భరోసా వద్దన్న వారు 14 మంది రైతులు ఈ విధంగా రైతులు తమ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శైలజ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య పిఏసిఎస్ వైస్ చైర్మన్ గణపతి డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజేందర్ రెడ్డి కే రాజయ్య కోటేశ్వర్ వనమాల రాజేశ్వరి సీఈఓ మొగిలి సిబ్బంది రైతులు హాజరైనారు.

# మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జడ్పీటిసి ఎంపిటిసిల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- ఎంపీపీ భీమాగాని సౌజన్య ఆధ్వర్యంలో...




**గీసుగొండ, జులై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమాగాని సౌజన్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గీసుగొండ మండల పరిషత్ ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంనిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని పదవీ కాలం పూర్తైనందున వారి సేవలను కొనియాడుతూ ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలకు పూలమాలతో,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు ఐదు సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకుని పదవులకు వన్నెతెచ్చారని అభినందించారు.రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తి కావడంతో మండలంలోని సమస్యలను జిల్లా స్థాయిలోకి తీసుకు వెళ్లే బాధ్యత అధికారులపైనే ఉందని వాటిని సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవ చేయాలని అధికారులకు సూచించారు.ఇప్పటినుంచి మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.గ్రామాల అభివృద్ధి లో ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపిటిసిలు మండల అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారం షాపులో దొంగతనానికి పాల్పడిన మహిళలను అరెస్టు చేసిన పోలీసులు

**తొర్రూరు/పాలకుర్తి ప్రతినిధి, జూలై 3 (పీసీడబ్ల్యు న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బంగారం షాపులో దొంగతనానికి పాల్పడిన మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రజనీకర్ జువెలరీ వర్క్స్ బాపూజీ జువెలరీ షాపులో బంగారం ఆభరణాలు కొనుగోలు చేయడానికి వచ్చిన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన భూక్య ,బుజ్జి, భూక్య కైలా, గుగులోతు వీర, భూక్య అమ్ములను బంగారు షాపులో రెండు జతల కాళ్ల పట్టీలు నాలుగు చేతి బ్రాస్లెట్ దొంగిలించారని సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు .ఈ మేరకు బంగారం షాపు యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు ఆధారంగా మహబూబా జిల్లా నర్సింహులపేట మండలంలో మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దొంగతనం జరిగిన 24 గంటలు తిరగకముందే చేదించిన పాలకుర్తి పోలీసులను అభినందించారు.

